నిరుద్యోగ భృతిని ఎప్పుడు అమలు చేస్తారు ? ఎమ్మెల్సీ

రామచంద్రాపురం, మార్చి 13, ప్రభాతవార్త: నిరుద్యోగ భృతి హామీని ఎప్పుటినుంచి అమలు చేస్తారో, నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాల్లో ఎప్పుడు నియమిస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ సమాదానం చెప్పాలని పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని శాసన సభ ఎన్నికల సందర్భంగా చేసిన హామిని ఇంకెప్పుడు అమలు చేస్తారని మండిపడ్డారు. నెలకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంకా ఇవ్వడం ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.యువ వికాసం పేరులతో కాంగ్రెస్ ప్రభుత్వం మరో మారు యువతను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతోందని విచారం వ్యక్తం చేశారు. 2లక్షల ఉద్యోగాలను ఎప్పుడు నియమిస్తారో ప్రకటించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. జాబ్ క్యాలెండర్‌ను ఇవ్వలేదని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

యూసుఫ్‌పేటలో బండ్ల ఊరేగింపు

పాపన్నపేట, మార్చి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని యూసుఫ్‌పేటలో కాముని పౌర్ణమిని పర్వదినాన్ని పురష్కరించుకుని అనంత పద్మనాభ స్వామికి బండ్ల తిరిగే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అనాధిగా వస్తున్న ఆచారంలో భాగంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి బండి ముందు తిరుగాడి కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

యూసుఫ్‌పేటలో బండ్లను తిప్పుతున్న దృశ్యం

స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

హుస్నాబాద్ రూరల్, మార్చి 13,ప్రభాతవార్త : హుస్నాబాద్‌కు నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలను నిర్మించేందుకు అనువైన స్థలాన్ని సేకరించేందుకు గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి శాతవాహణ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఉమేష్‌కుమార్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మండలంలోని ఉమ్మాపూర్ గ్రామ శివారులోని మహాసముద్ర గండి సమీపంలోని ప్రభుత్వ స్థలంతో పాటు జిల్లలగడ్డలోని గురుకుల పాఠశాల పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని హుస్నాబాద్ శివారులోని పాలిటెక్నిక్ కళాశాల దగ్గర ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించారు.పరిశీలించిన మూడు ప్రదేశాలలో కళాశాలకు అనువైన స్థలం ఎంపిక చేసి కళాశాల నిర్మాణం చేపడతామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ రవిందర్‌రెడ్డితో పాటు యూనివర్సిటీ బృందం తదితరులు ఉన్నారు.

జాతీయ యూనివర్శిటీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రణయ్ చేతన్ యువతేజ

మిరుదొడ్డి, మార్చి 13,ప్రభాతవార్త : జాతీయ స్థాయి యూనివర్శిటీ పోటీలకు మిరుదొడ్డికి చెందిన అందె చేతన్, వేముల యువతేజ, మద్దెల ప్రణయ్ ఎంపికయ్యారు.ఈ నెల 5,6వ తేదీలలో జరిగిన యూనివర్శిటీ ఎంపికలో మంచి ప్రతిభ కనబర్చడంతో ఉస్మానియా జెఎన్‌టియు యూనివర్శిటీ జట్లకు ఎంపికయ్యారు. ఈనెల 14 నుంచి 17 వరకు కర్ణాటకలోని బెంగుళూరు నార్త్ యూనివర్శిటీలో జరిగే జాతీయ యూనివర్శిటీ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారని మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఎంపిటిసి జి.భైరయ్య తెలిపారు.

నేడు డయల్ యువర్ డిఎం

హుస్నాబాద్ రూరల్, మార్చి 13,ప్రభాతవార్త : హుస్నాబాద్ డిపో అభివృద్ధి, ప్రయాణికుల ఫిర్యాదులు, అభిప్రాయాలను సేకరించేందుకు నేడు(శుక్రవారం) డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో డిపో అభివృద్ధికి సూచనలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫిర్యాదులు చేయాలనుకునే వారు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 7382852772 నంబర్ సంప్రదించి డిపో అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, మార్చి 13 ప్రభాతవార్త: మెదక్ జిల్లా ప్రజలకు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

హోలీ పండుగను ఆనందంగా జరుపుకోవాలి

మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, మార్చి 13 ప్రభాతవార్త: మెదక్ జిల్లా ప్రజలకు మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

సిపి డాక్టర్ అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజలు హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛీనయ సంఘటనలకు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సీపీ డాక్టర్ అనురాధ సూచించారు.గురువారం ఆమె మాట్లాడుతూ యువత మద్యం తాగి వాహనాలను నడపొద్దన్నారు. ప్రజలు సహజ సిద్ధమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాల న్నారు. బహిరంగ ప్రదేశాలపై,ఇష్టంలేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగునీళ్లు చల్లరాదన్నారు. పండుగ అనంతరం యువకులు చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు అచరించే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమైన ప్రదేశాలలో పోలీసు పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ప్రశాంతంగా హోలి పండగను జరుపుకోవాలి

ఎస్‌పి పరితోష్ పంకజ్

సంగారెడ్డి టౌన్, మార్చి 13, ప్రభాతవార్త: హోలీ పండగను సహజ సిద్ధ రంగులతో జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్‌పి పరితోష్ పంకజ్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ మధ్యం సేవించి వాహనాలు రోడ్డుపైకి తేవద్దన్నారు. బైకులపై పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ గుంపులు గుంపులుగా తిరిగాడుతూ శాంతిభద్రతకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాంప్రదాయ పద్ధతిలో పంగను ప్రశాంతంగా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని వివరించారు. శాంతి భద్రతలకు అనుగుణంగా ప్రతి వ్యక్తి మసులు కోవాలని సూచించారు. హోలి పండగ జీవితాల్లో ఆనందం నింపేలా మసులు కోవాలన్నారు. జిల్లా ప్రజలకు ఎస్‌పి ముందస్తుగా హోలి శుభాకాంక్షలు తెలిపారు.

ఏడుపాయల్లో ఘనంగా పల్లకి సేవ

పాపన్నపేట, మార్చి 13, ప్రభాతవార్త: ఏడుపాయల వనదర్గా భవాని మాతకు పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం ఘనంగా పల్లకి సేవను నిర్వహించారు. మూలవిరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవవిగ్రహాన్ని అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించి పూజలు నిర్వహించి భజనలుచేస్తూ పల్లకిని భజాభజంత్రీల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఆలయ మండపం నుంచి రాజగోపురం శివాలయం ముందు నుంచి ఆలయంవరకు అమ్మవారిని స్మరిస్తూ పల్లకిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస శర్మ, యాదగిరి, రవి, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలి

సంగారెడ్డిజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

కొండాపూర్, మార్చి 13 ప్రభాతవార్త: కొండాపూర్ మండలంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, కేజీవీబీ బాలికల పాఠశాల, ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. త్వరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని అధికారులకు సూచించారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి, అభ్యాస దీపికలో ఉన్న ముఖ్యమైన ప్రశ్నలను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను చేతిరాతతో రాస్తూ చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో చదువు, యోగా, మెడిటేషన్, కృత్రిమమేధా(ఏఐ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెంట్స్)పై పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చక్కగా సమాధానాలు చెప్పడంతో విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని కిచెన్‌షెడ్‌ను, స్టోర్‌రూమ్‌ను కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని వసతిగృహ సంక్షేమ అధికారికి కలెక్టర్ సూచించారు. వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు సమయం దగ్గర పడుతుందని, విద్యాశాఖ తరపున అందజేసిన స్టడీ మెటీరియల్ చదువుకుంటేనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని, మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ చలపతి రావు, ఏఈ మాధవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, తహశీల్దార్ అనిత, మండల విద్యాధికారి దశరథ్, ఉప తహసీల్దార్ ప్రదీప్, ఆర్ఐ మహాదేవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

వెంటిలేటర్‌పై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 13 (ప్రభాతవార్త): రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటిలేటర్‌పై ఉందని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. బుధవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం కింద 2 లక్షల ఎకరాల భూసేకరణ చేసి కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్‌లాంటి 11 ప్రాజెక్టులను నిర్మాణం చేసి రాష్ట్ర రైతాంగానికి లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించిన ఘనత కెసిఆర్‌కు దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 15 నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలను మోసం చేయడానికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, రైతులకు రైతు భరోసా ఎగ్గొట్టి కులగణన అనేది సక్రమంగా నిర్వహించలేదని తన ఎమ్మెల్యేలే రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని, 15 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అదోగతి పాలుచేసిన ఘనత రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో వచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ సర్టిఫికెట్లు ఇస్తూ తనేదో ఉద్యోగాలు ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ప్రతిపక్షం పోరాటం చేస్తేకానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి మేలుక వస్తలేదని, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి లేపాల్సి వస్తుందని ఎద్దేవచేశారు. సభ్య సమాజం తలదించుకునేలా రేవంత్‌రెడ్డి పాలన ఉందన్నారు. ఏ సమావేశం నిర్వహించినా కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిపద్ధతి కాదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజాపాలనపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ జకియొద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, ఊడెం కృష్ణారెడ్డి, రాంచంద్రం, గోపాల్‌రెడ్డి, మర్కంటి కనకయ్య, గంగిశెట్టి రవీందర్, పంబాల శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల దేవేందర్, భూపాల్‌రెడ్డి, ఖాసీం, రఘుపతిరెడ్డి, దయానంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనిల్‌కుమార్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 13 ప్రభాతవార్త: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనిల్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరకొరక నినిధులను విద్యారంగానికి కేటాయించి ఉద్దేశపూర్వకంగా ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ పథకాలను నిర్వీర్యం చేస్తున్న వైఖరిని మార్చుకొని అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయించి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా అడుగులు వేయాలన్నారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అనిల్ కుమార్. నగర సహ కార్యదర్శి కార్తికేయ, వరుణ్, నిరాజ్, చిన్న, నందకిషోర్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనిల్ కుమార్

మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

రాష్ట్ర అభివృద్ధికి సిఎం పెద్దపీట

-డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

వర్గల్, మార్చి 13 (ప్రభాతవార్త): రాజకీయ జన్మనిచ్చిన వర్గల్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.గురువారం వర్గల్ ఎస్సీ వాడలో రూ.40 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత కెసిఆర్ ప్రభుత్వ పాపాలు గజ్వేల్ పాలిట శాపాలుగా మారగా, గద్దలకు దోచిపెట్టే పనులు చేసి నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. గజ్వేల్ నడిబొడ్డున కేవలం పెద్ద పెద్ద భవనాలు నిర్మించి అభివృద్ధి పేరిట ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు విమర్శించారు. గజ్వేల్ సమస్యలపై మాట్లాడని ఇక్కడి ఎమ్మెల్యే కెసిఆర్‌ను ఫాంహౌజ్‌కే పరిమితం చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు అధిగమిస్తూ సిఎం రేవంత్‌రెడ్డి అద్భుత ప్రగతి సాధిస్తుండగా, అడిగిన వెంటనే గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలు లక్ష్యంగా గజ్వేల్ అభివృద్ధి కోసం రూ.2 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. సకల జనుల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక పథకాలు రూపొందించి అమలు చేస్తుండగా, త్వరలో అర్హులైన పేదలందరికీ రూ.5 లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్‌కార్డుల పంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో మల్లన్నసాగర్, కొండపోచ్చ సాగర్‌ల నుండి పంటలకు సాగునీరు అందించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పడుతుండడంతో జీర్ణించుకోలేకపోతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గజ్వేల్ ప్రవీణ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్ గౌడ్, కిషన్‌గౌడ్, పొన్నాల నర్సారెడ్డి, గణేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

సదానందస్వామి వారి గురుపాదుక పూజా మహోత్సవం

మర్కుక్, మార్చి 13 (ప్రభాతవార్త): శ్రీసదానంద సామల బాలరాజు రాజయోగి 18 వార్షిక ఆరాధన కార్యక్రమాన్ని మర్కుక్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం మేల్కొలుపు సేవ, గురు గీత పారాయణం, లఘు పూజకార్యక్రమం, నగరసంకీర్తన ఘనంగా నిర్వహించారు. సదానంద బాలరాజస్వామి కుటుంబ సభ్యులతో పూజలనునిర్వహించగా కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సదానంద ఆశ్రమ అధ్యక్షుడు బుద్ధి సత్తయ్య మాట్లాడుతూ ఈ పారాయణంలో మనిషి జీవన విధానాన్ని భక్తి పారవశ్యం యొక్క వివరాలను భూమిపై పుట్టిన ప్రతి జీవి భగవన్నామ స్మరణతో ఉండాలని తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో శ్రీసదానంద ఆశ్రమ ఉపాధ్యాయులు రాజయ్య, కార్యదర్శి కృష్ణమూర్తి, కుటుంబీకులు సామల యాదగిరి, ఎస్.బాలకృష్ణ, సత్యానందం, పరంధాములు, జ్యోతి, గురుమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనడానికి వలంటీర్లను గుర్తించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 13 ప్రభాతవార్త: జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి వివిధ శాఖల సమన్వయంతో శిక్షణకు రిసోర్స్ పర్సన్స్, వలంటీర్లను గుర్తించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబంలో ఆపదమిత్ర పథకం అమలుపై వివిధ శాఖల ద్వారా వలంటీర్లు, రిసోర్స్ పర్సన్స్ గుర్తింపుపై జిల్లా యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో డీఆర్‌డీవో, మెప్మా, హెల్త్, రెవిన్యూ, ఫైర్, మత్స్యశాఖ, ఇండస్ట్రీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌వో భుజంగరావులతో కలిసి కలెక్టర్ రాహుల్‌రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం విపత్తు ప్రమాదాల తగ్గింపు విపత్తు నిర్వహణ వ్యవస్థపై దృష్టి పెట్టడం, సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, సాంకేతిక పురోగతిని ఉపయోగించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని విపత్తులను మరింత ఆచరణాత్మక రీతిలో ఎదుర్కొనటానికి ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే అన్ని జిల్లాలను కవర్ చేస్తూ దీనిని ముందుకు తీసుకు వచ్చిందని చెప్పారు. జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి ఆసక్తి గల యువతీ యువకులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఎక్స్ సర్వీస్ మెన్, సివిల్, డిఫెన్సు ఉద్యోగులు, మహిళా సంఘాల వారు, రిసోర్స్ పర్సన్స్, వాలంటీర్లను జిల్లా నుండి 200 మంది యువ, ఉత్సాహభరితమైన, శక్తివంతమైన వాలంటీర్లను ఎంపిక చేయాలన్నారు. ఈ శిక్షణ రెండు బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసి మెదక్ టీఎస్జీవోస్ భవనం, మహిళా డిగ్రీ కళాశాల మెదక్‌లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. శిక్షణ సమయంలో వలంటీర్లకు ఉచితంగా భోజన సదుపాయం, వసతి సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. శిక్షణలో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి, వాటి నుండి ప్రజల ప్రాణాలను, వారి ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన శిక్షణను ఇవ్వడం, ప్రభుత్వ శాఖల విధుల పైనా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆపదమిత్ర పథకం ఈ నెల 20 నుండి ప్రారంభమై 31 వరకు 12 రోజులు ప్రతిరోజు పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రాలు వారి అధికార పరిధిలోని సాధారణ అత్యవసర పరిస్థితులలో సమన్వయం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ఇందిరా, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, మత్స్యశాఖ, అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

కబ్జా అయిన నాలా

పెద్దవాగులోకి నీరు వెళ్లే నాలా కబ్జా

-పట్టించుకోని అధికారులు

కొండాపూర్, మార్చి 13 ప్రభాతవార్త: మన్సన్‌పల్లి గ్రామ రెవిన్యూ శివారులో గ్రామానికి గిఫ్ట్ చేసిన 194, 196 సర్వే నెంబర్‌లలోని భూమిలో వున్న పెద్ద నాలాను పూర్తిగా మూసివేసి కబ్జా చేసిన వెంచర్ యజమానులు. వివరాల్లోకి వెళ్తే మన్సన్‌పల్లి గ్రామ సర్వే నెంబర్ 194, 196 లలో హైదరాబాద్‌కు చెందిన బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొండాపూర్ రెవెన్యూ మునిదేవునిపల్లి, మన్సన్‌పల్లి, లక్ష్మారెడ్డి గూడెం గ్రామాల రైతుల నుంచి భూములు కొనుగోలుచేసి శ్రీధి హాబిట్రేట్స్ ఎల్ఎల్‌పీ రఘునాథ్ డెవలపర్స్ పేరుతో నాలా కన్వర్షన్స్ చేసుకొని పెద్ద పెద్ద వాగులను చిన్నగా సుమారు రెండుఎకరాల పొడవు నాలాను పూర్తిగా మూసివేశారు. తమ వెంచర్‌కు అనుకూలంగా నాలాలపై అద్భుతమైన రోడ్లు ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో మునిదేవుని పల్లి ప్రభుత్వ భూమిలో నుండి ఎర్ర మట్టి తీసుకొచ్చి పెద్ద కాలువను పూడ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కబ్జాకు గురైన నాలా, కాలువను పరిశీలించి, యధావిదిగా నీరు వెళ్లేటట్లు చేసి నాలా కబ్జా చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కొనసాగుతున్న రిలేదీక్షలు

నర్సాపూర్, మార్చి 13. ప్రభాతవార్త : నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని ప్యారానగర్ శివారులో నిర్మిస్తున్న జిహెచ్ఎంసి డంపు యార్డును వెంటనే నిలిపివేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. నర్సాపూర్‌లో అ అఖిలపక్షం ఆధ్వర్యంలో డంపు యార్డుకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో గురువారం నర్సాపూర్ అడ్డ కూలీల యూనియన్ సభ్యులు కూర్చున్నారు. ఈ దీక్షలకు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ మల్లేష్ గౌడ్, బిజెపి ఓబీసీ నాయకులు పెద్ద రమేష్‌గౌడ్, లోక్సత్తా మిరియాల చంద్రశేఖర్ గుప్తా, బిజెపి నాయకులు దిగంబర్ రావు, బాదె బాల్‌రాజ్, సంగసానిరాజు తదితరులు

మాట్లాడుతున్న పట్టణ సిఐ శివలింగం

ఉపాధ్యాయులే విద్యార్థుల రోల్ మోడల్ : సిఐ

జహీరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: విద్యార్థులకు ఉపాధ్యాయులే రోల్ మాడల్ అని పట్టణ సిఐ శివలింగం అన్నారు. గురువారం మండల పరిధిలోని షేకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సేఫ్టీ సెక్యూరిటీ మోటివేషన్ అవగాహన కార్యక్రమానికి సిఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పాఠశాలపై పోలీసుల నిఘా ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగయ్య,ఉపాధ్యాయులు రమేష్ రాథోడ్ పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, తాజా మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, మహమ్మద రిజాజుద్దీన్, మహమ్మద్ అబ్దుల్ఖుద్దుస్, బిచ్చయ్య, సిఆర్పి శేఖర్, పాఠశాల అధ్యక్షురాలు సుజాత పాల్గొన్నారు.

గజగట్లపల్లిలో ఘనంగా స్వయం పాలన

స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు

చిన్నశంకరంపేట, మార్చి 13,ప్రభాతవార్త: మండల పరిధి గజగట్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు ఘనంగా స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. జిల్లా విద్యాధికారిగా రేవంత్, మండల విద్యాధికారిగా అక్షర, ప్రధానోపాధ్యాయులుగా ప్రణీత్‌లు వ్యవహరించారు. విద్యార్థులు టీచర్లుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.

రైతులకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి

జిన్నారం, మార్చి 13, ప్రభాతవార్త: మండలంలోని జంగంపేట్, దాదిగూడెం గ్రామాల రైతులుతో కలిసి గుమ్మడిదల విద్యుత్ శాఖ ఏడి దుర్గా ప్రసాద్ గురువారం మధ్యాహ్నం విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు రబీ సీజన్లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులతో నేరు గా ఆయన మాట్లాడారు ట్రాన్స్ ఫార్మర్ల పనితీరు విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలున్నా విద్యుత్ సిబ్బంది దృష్టికితీసుకురావాలని ఆయన కోరారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆయా గ్రామాల లైన్ మెన్ లకు సిబ్బందికి సూచించారు. సమస్యల పట్ల విద్యుత్ సిబ్బంది పట్టించుకోకపోతే చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు వినియోగదారుల పట్ల విద్యుత్ సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. జంగంపేట్, దాదిగూడెం గ్రామాల రైతులతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఏ.ఈ. వెంకటేశ్వర్లు రైతులు గోవర్ధన్ రెడ్డి, కొర్వి కుమార,యాదగిరి,నరసింహ,విద్యుత్ సిబ్బంది ఉన్నారు...

వావిలాల శ్రీమల్లికార్జున స్వామి జాతరకు ఆహ్వానం

గోవర్ధన్‌రెడ్డికి ఆలయనిర్వాహకులు ఆహ్వానపత్రికను అందిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, మార్చి 13,ప్రభాతవార్త: గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలోని వావిలాలలో శ్రీమల్లికార్జునస్వామి వారి జాతర మహోత్సవం మార్చి 16 నుంచి 18 వరకు గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.జాతర సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ములగోవర్ధన్ రెడ్డికి ఆలయ నిర్వాహకులు ఆహ్వానం పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిన్న పాపని కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

చెక్ డ్యామ్‌ను ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి

చెక్‌డ్యామ్‌ను ప్రారంభిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి, మార్చి 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని మానేపల్లి వాగుపై సెనెగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన చెక్ డ్యామ్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి గురువారం ప్రారంభించారు. సెనెగల్ ఫౌండేషన్ వారు నర్సాపూర్ నియోజకవర్గంలో చేపట్టే సేవా కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా రాజిరెడ్డి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం నిధుల కొరత ఉందని అన్నారు. గ్రంథాలయాలకు సెనెగల్ ఫౌండేషన్ వారు తమ సేవా కార్యక్రమాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, నరసింహారెడ్డి, రామకృష్ణారావు, తలారి మల్లేశం, సెనెగల్ ఫౌండేషన్ ప్రతినిధులు, తహశీల్దార్ కృష్ణ, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఈఈ రాజేందర్ రావు, ఏఈఈ కవిత తదితరులు పాల్గొన్నారు.

పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి : సిఐ

న్యాల్‌కల్, మార్చి 13, ప్రభాతవార్త: హోలి, రంజాన్‌పండగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని రూరల్ సిఐ జక్కుల మనుమంతు సూచింఆరు. గురువారం మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలోని పోలీసు ఠాణాలో పీస్ కమటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా సిఐ జక్కుల హనుమంతు, ఎస్ఐ చల్లా రాజశేఖర్‌లు మాట్లాడుతూ ఇతరులకు ఇబ్బందులు కల్గకుండా పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయా సంఘాల నాయకులకు సూచించారు. కార్యక్రమంలో రాయికోడ్, ఝరాసంగం పోలీసుఠాణా ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యార్థులు నైతిక విలువలను అలవర్చుకోవాలి
-డిఎస్‌పి వెంకట్‌రెడ్డి

నారాయణఖేడ్, మార్చి 13, ప్రభాతవార్త: చదువుతో పాటు విద్యార్థులు నైతిక విలువలను అలవర్చుకోవాలని డీఎస్పీ వెంకట్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సత్యసాయి సంస్థ సేవలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. గురువారం సత్య సాయి మందిరంలో నారాయణఖేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి, వృద్ధులకు చేతి ఊత కర్రలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వేలాది మంది విద్యార్థులకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని అన్నారు. పేదవారికి భోజనం అందిస్తున్నారనని, గతంలో అనేకమార్లు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవసంస్థ బాధ్యులు శంకరప్ప, హనుమారెడ్డి, వెంకటేశం, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య, జైపాల్‌రెడ్డి, ధన్‌సింగ్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

జనావాసాల మధ్య మురుగునీటి గుంటలు

-పందులకు, దోమలకు ఆవాసాలు..
-పొంచి ఉన్న విషజ్వరాలు..
-పర్యవేక్షణ లేక పడకేసిన పారిశుద్ధ్యం..

బొంరాస్‌పేట్, మార్చి 13, ప్రభాతవార్త: పారిశుధ్య సమస్య పరిష్కారం కోసం ఎప్పటి కప్పుడు ప్రభుత్వాలు పలుపథకాలు ప్రవేశపెడుతున్న అవి క్షేత్రస్థాయిలో అమలుచేయాల్సిన అధికారుల నిర్లక్ష్యంవల్ల నీరుగారుతున్నాయి. అందుకు ప్రత్యక్షనిదర్శనం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యవ్యవస్థ. మండల కేంద్రంలో మురుగుకాల్వలు లేక ప్రధాన రహదార్ల పైనేకాకుండా పలువీధుల్లో మురుగునీరు పరుగులు పెడుతుంది. దీంతో పలువీధుల్లో జనావాసాల మధ్యనే మురుగునీరుచేరి మురుగుకుంటలు దర్శనమిస్తున్నాయి. ఈమురుగు కుంటలు పందులకు, దోమలకు ఆవాసయోగ్యాలుగా మారాయి. పరిసర ప్రాంతవాసులకు ముక్కుపుటాలదిరేలా భరించలేని దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో ప్రజలు తరచూ విషజ్వరాల బారినపడుతున్నారు. మండలకేంద్రంలో 12వార్డులుండగ, దాదాపుగా 4వేల పైచిలుకు జనాభా ఉంటుంది. బొంరాస్‌పేట్ గ్రామ పంచాయతీగా ఏర్పడి దాదాపు60ఏళ్లదాటినా అభివృద్ధికి ఆమడదూరంగా ఉంది. ప్రభుత్వాలు మారుతున్న గ్రామపంచాయితీలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. పారిశుధ్య సమస్య నివారణకై శాఖాపరమైన చర్యలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించవలసిన పంచాయతీ శాఖాధికారులు ఇవేమీ పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో

11వ వార్డు లోని కలాల్ వాడి లో జనావాసాల మధ్య యున్న మురుగు కుంట

గ్రామపంచాయతీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికైన సంబంధితశాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామపంచాయతీలో అస్తవ్యస్తంగా నెలకొన్న పారిశుధ్య సమస్య నివారణకై మురుగు కాల్వలు నిర్మించి, ప్రజలు విషజ్వరాల బారినుండి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దళితులను అవమానించడం బిఆర్ఎస్ పనిగా పెట్టుకుంది
-షాద్‌నగర్ తాలుకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్

షాద్‌నగర్, మార్చి 13, ప్రభాతవార్త:

మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేస్తున్న ఎస్సీ సెల్ నాయకులు

దళితులను అవమానించడమే బిఆర్ఎస్ పనిగాపెట్టుకుందని షాద్‌నగర్ తాలుకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలకు నిరసగా కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనంచేశారు. ఈసందర్భంగా సురేందర్ మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పట్ల అనుచితవ్యాఖ్యలుచేస్తూ ఏకపక్షంగా సంబోధిస్తూ అసెంబ్లీసాక్షిగా బెదిరింపులకు పాల్పడిన జగదీశ్వర్‌రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులు బాగుపడితే ఓర్చుకోలేని దొరలపార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. దళితుల్లో కష్టపడి చదివి రాజకీయంగా అభివృద్ధిచెంది తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా కూర్చుంటే అగ్రవర్ణాలైన దొరలకు కంటగింపుగామారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత నాయకులను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రపన్నుతుందని అన్నారు. గతంలో భట్టి విక్రమార్క సీఎల్పీనాయకుడిగా ఉన్నప్పుడు అనేక అవమానాలకు గురిచేసిందని అన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తానని, తెలంగాణకు కాపలాకుక్కలా ఉంటానని చెప్పిన కెసిఆర్ దళితులను దగాచేశారని ఆరోపించారు. దళితులకు మూడెకరాలభూమి ఇస్తామని ఇవ్వలేదని, దళిత బంధు పేరిట ప్రజలకు తాకులాట పెట్టారని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు సింగపాక అనిల్‌కుమార్, నాగి సాయిలు, తాలుకానాయకుడు జాంగారి రవి, చిల్కమర్రి నర్సింలు, జాంగారి జంగయ్య, మహిపాల్, విక్రమ్, సింగపాగ రవి పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జర్నలిస్టులను అరెస్టుచేస్తారా?
-మహిళా జర్నలిస్టుల అరెస్టునుఖండించిన మాజీఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, మార్చి 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జర్నలిస్టులు వార్తలను ప్రసారంచేస్తుంటే అప్రజాస్వామికపద్ధతిలో మహిళా జర్నలిస్టులు అని కూడా చూడకుండా అరెస్టులుచేస్తూ కాంగ్రెస్‌ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తుందని మాజీఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. రైతుబంధు నిధుల విడుదలలో అలసత్వం వహించడంపట్ల రైతు తమ ఆవేదనను వ్యక్తం చేసిన తీరును మహిళాజర్నలిస్టు రేవతి, తన్వియాదవ్‌లు తమ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రసారంచేస్తే, వివరణ ఇవ్వాల్సిన ప్రభుత్వం జర్నలిస్టులను అరెస్టు చేయడం దురదృష్టకరమని, జర్నలిస్టుల అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి అరెస్టుచేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని అంజయ్యయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

ఉపాధిపనుల్లో అక్రమాలకు తావులేదు

షాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకంలో పనులు సక్రమంగా జరిగేలాచూడాలని డిఆర్డీవోపిడి శ్రీలత అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో ఉపాదిహామిభవనంలో 15వవిడత సామాజికతనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించగా, పర్యవేక్షణ అధికారిణిగా శ్రీలత హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధిహామీపనుల్లో అవకతవకలు, ఆక్రమాలు జరగకుండాచూడాలని, అక్రమాలకుపాల్పడినట్లు తేలితే కఠినచర్యలుతప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అపర్ణ, ఎంపిఓ శ్రీనివాస్, ఏపివో వీరాసింగ్, ఎస్ఆర్‌పి రంజిత్ తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమపథకాలు
-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

మొయినాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: అర్హులందరికీ సంక్షేమపథకాలు అందుతాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం మొయినాబాద్‌మండలం మేడిపల్లిగ్రామంలో ప్రజాపాలనలోభాగంగా లబ్దిదారులకు రేషన్‌కార్డులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో ప్రజాప్రభుత్వంలో ప్రతిపేదవాడికి సంక్షేమపథకాలు అందుతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణరాష్ట్రం ఏర్పడిననాటి నుండి 11ఏళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క రేషన్‌కార్డు పంపిణీచేసిన పాపానపోలేదని, రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, నిరుపేదలకు రేషన్‌కార్డుల ప్రక్రియ మొదలుపెట్టిన తక్కువ సమయంలోనే అర్హులచేతికి రేషన్‌కార్డులు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం పేదప్రజలకు అన్నివేళలా అండగా ఉంటుదన్నారు. ఆయనచేతులమీదుగా రేషన్‌కార్డులు, బియ్యం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్రసభ్యులు శాబాద్ దర్శన్, పిఎసిఎస్ చైర్మెన్ మందాడి చెంద్రారెడ్డి, మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్, నయాబ్ తహసీల్దార్ వినోద్‌కుమార్‌గౌడ్, సర్దానగర్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ బోడ జంగయ్య, డైరెక్టర్లు, బిల్లపాటి సత్యనారాయణ, కావలి రమేష్‌ముదిరాజ్, మాజి పిఎసిఎస్ చైర్మెన్ కావలి యాదయ్య, ముదిరాజ్, మాజి ఎంపిటిసి పట్నం రాంరెడ్డి, జిల్లా మత్స్యకారులసంఘం చైర్మెన్ నారాయణపురం మహేందర్‌ముదిరాజ్, జిల్లా ఓబిసి వైస్‌చైర్మెన్ రేనట్ల రాజుగౌడ్, దూది ప్రవీణ్, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు బోక్క వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మహ్మద్ మిన్హాజోద్దిన్, మాధవపురం విజయ్‌రాజ్, నరేష్, యాదగిరిచారి, పార్టీనాయకులు మల్లేష్‌ముదిరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు పంపిణీచేసిన ఎమ్మెల్యే

శంకర్‌పల్లి, మార్చి 13, ప్రభాతవార్త: ప్రజాపాలనలోభాగంగా, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకర్‌పల్లి మండలం మొకిలగ్రామానికి చెందిన లబ్దిదారులకు నూతన రేషన్‌కార్డులను గురువారం పంపిణీచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్తరేషన్‌కార్డులను అందజేస్తుందన్నారు. రేషన్‌కార్డ్ రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోమారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్‌బియ్యం వచ్చేలా అధికారులు కృషిచేస్తారన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్ పాల్గొన్నారు.

మహిళలు ఆత్మరక్షణకోసం కరాటే నేర్చుకోవాలి

శంకర్‌పల్లి, మార్చి 13, ప్రభాతవార్త: మహిళలు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్‌బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత రవీందర్‌యాదవ్ అన్నారు. ఎల్‌బికే షార్ట్‌ఫిలిం డైరెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన భరోసా షార్ట్‌ఫిలిం గ్రూప్ సభ్యులను నటులను గురువారం అభినందించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ కరాటేతో పాటు చదువులోకూడా విద్యార్థులు బాగారాణించాలని తెలిపారు. మహిళల రక్షణకోసం షీటీం, పోలీసుయంత్రాంగం కూడా రక్షణ కల్పించేవిధంగా ఎన్నో చర్యలు తీసుకుంటుందన్నారు. నిందితులనుపట్టుకుని జైలుకు పంపడం కూడా జరిగిందని తెలిపారు. మహిళలకు పోలీస్ అండగా అనుక్షణం ఉంటుందని అలాగే మహిళలు కరాటేను తప్పకుండా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్‌కుమార్ ప్రధాన కార్యదర్శి వేనేంద్రచారి షార్ట్‌ఫిలిం నటులు భవ్య, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 13, ప్రభాతవార్త : తాండూరు నియోజకవర్గం ఎంపీపీఎస్ సంగెంఖుర్దు ఉపాధ్యాయులు, విద్యార్థులు సొంత గ్రామానికి చెందిన, శివకుమార్,భా ్రప్రియ, దంపతుల కుమారుడు, వశిష్ట, హాస్పిటల్‌లో ఉన్నారని తెలుసుకుని సంగెంఖుర్దు వారు పొదుపు చేసుకున్న డబ్బులు అక్కడ పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు సతీదేవి, ఉపాద్యాయులు, పరమేష, జయశ్రీ. స్కావెంజర్ అంజమ్మ అందరూ కలిసి రూ.2500 ఆర్థిక సహాయం చేశారు. బాబుకు తొందరగా కోలుకుని, ఇంటికి తిరిగి రావాలని, సంగెం గ్రామంలో ఉన్న ఆ సంగమేశ్వరుణ్ణి,ప్రార్థించడం జరిగింది.

విద్యాసంస్థలు సిపిఆర్ శిక్షణాకార్యక్రమాలను నిర్వహించాలి

-ఇఎంఆర్ఐ గ్రీన్‌హెల్త్ సర్వీసెస్‌లో దేశంలోనే మొదటిసారిగా రిససిటేషన్ అకాడమీ ఏర్పాటు
-ప్రారంభించిన రాష్ట్రప్రభుత్వ ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్

రిససిటేషన్ అకాడమీని ప్రారంభించిన రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, పాల్గొన్న ఇఎంఎల్‌సి రీసర్చ్ డైరక్టర్ జివిరమణారావు

శామీర్‌పేట, మార్చి 13, ప్రభాతవార్త: అన్ని విద్యాసంస్థలు సిపిఆర్ శిక్షణాకార్యక్రమాలను నిర్వహించాలని, ఇఎంఆర్ఐ గ్రీన్‌హెల్త్ సర్వీసెస్‌లో దేశంలోనే మొదటిసారిగ రిససిటేషన్ అకాడమీని ప్రారంభించటం ప్రశంసనీయమని రాష్ట్రప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటమండలం దేవరయాంజాల్‌లోని ఇఎంఆర్ఐలో రిససిటేషన్ అకాడమీకి ఆయనవిచ్చేసి ప్రారంభించారు. ఇఎంఆర్ఐ జిహెచ్ఎస్ క్యాంపస్‌లో లీడర్‌షిప్ వర్క్‌షాపు నిర్వహించబడింది. దీనిపై ప్రపంచవ్యాప్తంగ కార్డియాక్ అరెస్ట్ సర్వైవల్ రేట్‌లను పెంచటానికి గోల్డ్ స్టాండర్డ్‌గా గుర్తించబడిన గ్లోబల్ రిససిటేషన్ అలయన్స్(జిఆర్ఎ) 10దశల అమలుకుమద్దతుగా రూపొందించబడింది. సమర్దవంతంగ అమలుచేయటానికి 2030నాటికి దేశంలోని లక్ష ప్రాంతాల్లో కార్డియాక్ అరెస్ట్ కేసులలో 2శాతంనుంచి 10శాతంవరకు రిటర్న్స్ ఆఫ్ స్పాంటేనియస్ సర్క్యులేషన్ మెరుగుపడుతుందని ఆర్ఎఐ విశ్వసిస్తుంది. రిససిటేషన్ అకాడమీ దేశంలో ఆకస్మికకార్డియాక్ అరెస్ట్స్‌లలో(ఎస్సిఎ) మనుగడ రేటును మెరుగుపర్చటం లక్ష్యంగాపెట్టుకుంది. దేశంలో 1.2మిలియన్ల ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌లు నమోదు అయినట్లు ఇఎంఆర్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ రకమైన అకాడమీ దేశంలోనే మొదటిదని, పునరుజ్జీవశిక్షణలో శ్రేష్టతకు అంకితం చేయబడిందన్నారు. అటువంటి 30అకాడమీలు ఉన్న ప్రపంచంలోని ఇతరదేశాలలో చేరటం జరిగిందన్నారు. ఇఎంఆర్ఐలో ఎమర్జెన్సీ మెడిసిన్ లర్నింగ్ సెంటర్ (ఇఎంఎల్‌సి) అండ్ రిసర్చ్ డైరక్టర్ డాక్టర్ జి.వి.రమణరావు ప్రారంభంలో స్వాగతోపన్యాసం చేశారు. ఇప్పటివరకు ఇఎంఆర్ఐ ద్వారా నిర్వహించబడుతున్న 108అత్యవసర అంబులెన్స్ సేవలు 30కోట్లకు పైగా అత్యవసర పరిస్థితులకు హాజరైనట్లు వివరించారు. 80లక్షలమంది ప్రాణాలను కాపాడినట్లు వివరించారు. వారిని అంబులెన్స్‌లోనే 7.5లక్షల డెలివరీలకు సహాయంచేయటం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, ఎండి ఎన్‌హెచ్ఎం, సిఇఒ ఆరోగ్యశ్రీట్రస్ట్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో అంబులెన్స్ లభ్యత మెరుగ్గా ఉందని అన్నారు. ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ప్రతి లక్ష మందికి ఒక బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ నిష్పత్తిని సిఫార్సు చేస్తున్నప్పటికీ తెలంగాణలో ప్రస్తుతం ప్రతి 64,500మందికి ఒక అంబులెన్స్ ఉందన్నారు. ప్రతి 50వేల మందికి ఒక అంబులెన్స్‌కు ఈ నిష్పత్తిని మరింత మెరుగుపర్చటం లక్ష్యం అని అన్నారు. రోగి ఫలితాలను మెరుగుపర్చటానికి గోల్డెన్ ఆవరణలో ట్రామ కేర్ డెలివరీ చేయవలసిన కీలకమైన అవసరాన్ని సీనియర్ అదికారి వివరించటం జరిగిందన్నారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో అత్యవసర వైద్యప్రతిస్పందన సామర్థ్యాలను బలోపేతంచేసే లక్ష్యంతో 100ట్రామాకేర్ సెంటర్‌లను ఏర్పాటు చేయటం ద్వారా తెలంగాణ తన ఆరోగ్యసంరక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చటానికి కృషి చేస్తుందన్నారు. 50వేలమంది పౌరులతో పాటు రాష్ట్రంలోని పోలీసుసిబ్బంది అందరు ప్రాణాలను రక్షించేపద్ధతుల్లో శిక్షణ పొందారని, సిపిఆర్‌లో శిక్షణ, అవగాహన ప్రాముఖ్యత ప్రదానం అన్నారు. వివిధదేశాలనుంచి పలువురు అధ్యాపకులు, ఇఎంఆర్ఐ ప్రముఖులు, పలువురు ప్రముఖవైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు

కాంగ్రెస్ సర్కారుతోనే గ్రామాల, పట్టణాల అభివృద్ధి
పట్టణ అధ్యక్షుడు అత్తు

సిద్దిపేట అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త : కాంగ్రెస్ సర్కారుతోనే గ్రామాల, పట్టణాల అభివృద్ధి జరగుతుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. గురువారం సిద్దిపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ సర్కారు హయాంలో గ్రామాల, పట్టణాల అభివృద్ధిని పట్టించుకున్న పాపానపోలేదన్నారు. గత బిఆర్ఎస్ సర్కారు అభివృద్ధి, సంక్షేమం పట్టించుకోలేదు కానీ లక్ష కోట్ల అప్పులు మాత్రంన చేసిందని ఆరోపించారు. ప్రతి ఒక్కరిపై రూ.2 లక్షల అప్పుల బారం మోపిందన్నారు.రాష్ట్రం అప్పుల ఉబిలో ఉన్నప్పటికి సిఎం రేవంత్‌రెడ్డి ఓర్పు, సహనంతో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నిలిచిపోయిన బిటి రోడ్ల నిర్మాణా పనులకు సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు రూ.45 కోట్లు మంజూరు చేసినందులకు సిఎంతో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. బిటి రోడ్ల నిర్మాణాలకు నిధులు తానే మంజూరు చేయించానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు చెప్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న హరికృష్ణ

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హరికృష్ణ

నంగునూర్, మార్చి 13, ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. మండల పరిధిలోని నర్మెటలో రూ.25 లక్షలు, ముగ్దంపూర్‌లో రూ.30 లక్షలు, సిద్దన్నపేటలో రూ.20 లక్షలు, పాలమాకులలో రూ.10 లక్షల ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో సీసీ రోడ్లు నిర్మాణాలకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి సహాయ సహకారాలతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆయా కార్యక్రమాలలో పార్టీ నాయకులు తప్పెట శంకర్, దేవులపల్లి యాదగిరి, బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, ముద్దం లక్ష్మీ, పూజల గోపికృష్ణ, సత్తయ్య, ఎర్ర మహేందర్, జనార్ధన్‌రెడ్డి, కుమారస్వామి, ప్రవీణ్, మనోహర్‌రెడ్డి, వంశీ, ప్రతాప్, రాకేష్, పవన్, రజని, రంగు అశోక్‌గౌడ్, భూపాల్, యాదయ్య, రాములు, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కూలగొట్టిన బ్రిడ్జిని వెంటనే పునర్ నిర్మించాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త : హైదారాబాద్ రోడ్డులోని బావిషిఖాన్ పూల్‌వద్ద ధ్వంసంచేసిన మున్సిపల్ బ్రిడ్జిని పునర్ నిర్మించలని కోరుతూ గురువారం డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.డి.షాబుద్దీన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు కూలగొట్టిన బ్రిడ్జిని వెంటనే పునర్ నిర్మాణం చేయాలన్నారు. గతంలో కమిషనర్, మున్సిపల్ చైర్మన్ అక్రమంగా ఓ వ్యక్తికి భవన నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో ఆ వ్యక్తి భవనం నిర్మించడంతో పాటు భవనం ముందున్న మున్సిపల్ ఆస్తిని ధ్వంసంచేశారని తెలిపారు. ఆయనవెంట నాయకులు మెరుగు రాజు, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు అనిల్, రాజిరెడ్డి ఉన్నారు.

పోతిరెడ్డిపల్లిలో స్వయం స్వపరిపాలన దినోత్సవం

స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు

చేర్యాల, మార్చి 13, ప్రభాతవార్త : మండలంలోని పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో కడవేరుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.కిషన్, అంగన్‌వాడీ టీచర్లు, కత్తుల అండాలు, గర్నెపల్లి ఉపేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి

బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ రవిందర్‌గౌడ్

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న దృశ్యం

హుస్నాబాద్ టౌన్, మార్చి 13, ప్రభాతవార్త : గోవధ చట్టాన్ని వారసంతలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గో సంరక్షణ కమిటీ, బిఎస్పి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జీ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఎంతో మంది గోవును గోమాత అని పూజిస్తారని అయితే అలాంటి గోవులను నిబంధనల ప్రకారం వెటర్నరీ డాక్టర్ల అనుమతి లేకుండా ఆరోగ్యంగాఉన్న ఆవులు, ఎడ్లు, దూడలను వ్యాపారస్థులు అక్రమంగా గోవధ శాలలకు తరలిస్తున్నారన్నారు. దీనిద్వారా ఈ ప్రాంతంలో పశు సంపద తగ్గిపోతుందని ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గో సంరక్షణ, బిఎస్పి నాయకులు శ్రీదేవి, శంకర్, వేల్పుల రాజు, శ్రీను, విక్రమ్ ఉన్నారు.

విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

అక్కన్నపేట, మార్చి 13, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని ఏబివిపి మండల కన్వీనర్ రాహుల్ సంఘం సభ్యులతో కలసి స్థానిక తహసీల్దార్‌కు బుదవారం వినతి పత్రాన్ని అందజేశారు. డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ళుగా అధికారంలో ఉన్న బిర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి నిధులు కేటాయించకుండా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు.దీనిని గుర్తించి ప్రజలు ఆ పార్టీని ప్రభుత్వాన్ని గద్దె దించారని అన్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి నిధులు కేటాయించకుండా విద్యావ్యవస్తను నాషనం చేస్తుందన్నారు.ప్రభుత్వం విడుదల చేసే బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు మంజూరు చేయాలన్నారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అంతే కాకుండా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్‌మెంట్,స్కారల్ షిప్స్ విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శేఖర్,అజయ్,రంజిత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

రైతులపై కాంగ్రెస్‌కు కనీసం కనికరం లేదు

రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

ఎండిన పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

చేర్యాల, మార్చి 13, ప్రభాతవార్త : రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి కనికరం లేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగపురి, శభాశ్‌గూడెం గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం నాయకులు ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి వరి వేస్తే నోటికి వచ్చిన పంట ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో ఈ నష్టం జరుగుతుందన్నారు. ముందస్తు తపాస్‌పల్లిరిజర్వాయర్‌లోకి నీటిని నింపి చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువు, కుంటలను నీటిని వదిలితే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పడం మాని పొలాలకు నీరందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎండిపోయిన పంటలను పరిశీలించి ఎకరాకు రూ. 50 వేలు అందించాలన్నారు. ఆయనతో తేలు ఇస్తారి, మోకు దేవేందర్ రెడ్డి, నాగపురి కనకయ్య, యాదగిరి, ఉప్పలయ్య, కనకయ్య, రమేష్, బాలు తదితరులు ఉన్నారు.

సిపియం పార్టీ ఆధ్వర్యంలో...

మండలంలోని తాడూరు, చిట్యాల, దానంపల్లి, కమలాయపల్లి, అర్జునపట్ల తదితర గ్రామాల్లో ఎండిన వరి పంటలను సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎండిన పంటలను పరిశీలించి ఎకరాకు రూ. 50 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నాయకులు కొంగరి వెంకటమావో, బండ కింది అరుణ్, సుర్న తిరుపతి, మల్కని ఎల్లయ్య, బొడిగం చంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, వెంకటయ్య ఉన్నారు.

ములుగు ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరిస్తున్న మేరీ స్వర్ణకుమారి

ములుగు ఎంపిడివోగా మేరీ స్వర్ణకుమారి

ములుగు, మార్చి 13 (ప్రభాతవార్త): ములుగు మండల నూతన ఎంపిడివోగా మేరీ స్వర్ణకుమారి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపిడివోగా పనిచేసిన పిఎస్‌ఆర్‌కె.శర్మ నల్లగొండ జిల్లాకు బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న స్వర్ణకుమారి బదిలీపై ములుగు మండలానికి వచ్చారు. ఎంపిడివో గా బాధ్యతలు స్వీకరించిన స్వర్ణకుమారికి మండల సూపరింటెండెంట్ రామ చంద్రం, ఎంపిఓ నరసింహారావు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

పరిశ్రమ నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు

రైతులకు నచ్చజెప్తున్న అధికారులు

ములుగు, మార్చి 13 (ప్రభాతవార్త): మండల పరిధిలోని తునికిబొల్లారం గ్రామ శివారులో నిర్మిస్తున్న ఓ ప్రైవేట్ పరిశ్రమ నిర్మాణ పనులను రైతులు అడ్డుకున్నారు. టిఎస్‌ఐఐసి ప్రభుత్వ పరిశ్రమల సంస్థ రైతు వీరన్నగారి ఇంద్ర సేనారెడ్డి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అతని భూమికి డబ్బులు ఇవ్వకుండా 340 సర్వే నెంబర్‌లోగల ఎకరం భూమిని ఓ పరిశ్రమకు అప్పగించగా గురువారం పనులు మొదలుపెట్టారు. విషయం తెలుసుకున్న రైతు వీరన్నగారి ఇంద్రసేనారెడ్డి, సోదరులు వీరన్నగారి పోచిరెడ్డి, దేవేందర్‌రెడ్డిలు పరిశ్రమ నిర్మాణం కోసం గుంతలు తీస్తున్న జెసిబిని అడ్డుకున్నారు. దీంతో పరిశ్రమ యజమానులు టిఎస్‌ఐఐసి అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్కడికి చేరుకున్న తహసీల్దార్ ఆరీఫా, టిఎస్‌ఐఐసి జోనల్ మేనేజర్, స్థానిక ఎస్‌ఐ విజయ్‌కుమార్‌లు ఇరువర్గాలకు నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది. రైతులు వారిభూమిలో ఎలాంటి పరిశ్రమ పనులు మొదలుపెట్టినా తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. కాగా అధికారులు మాత్రం 340 సర్వే నెంబర్‌లోని భూమికి సంబంధించిన మొత్తం డబ్బులు ప్రభుత్వం ద్వారా ముట్టాయని, ఒకవేళ సంబంధిత భూమికి డబ్బులు ముట్టనట్లయితే పై అధికారులతో మాట్లాడి డబ్బులు ఇప్పిస్తామని తహసీల్దార్ ఆరీఫా చెప్పడంతో రైతులు మాత్రం మాకు డబ్బులు వద్దు మా భూమి మాకే కావాలని అంటున్నారు. పరిశ్రమ యజమానులు మాట్లాడుతూ ఫైనాన్స్‌ల ద్వారా కోట్ల రూపాయలు తీసుకొచ్చి పరిశ్రమ నిర్మాణం కోసం వెచ్చించి భూములు తీసుకుంటే రెండు సంవత్సరాలు గడుస్తున్నా మా పనులకు ఆటంకం కలిగించడం ఏమిటని టిఎస్‌ఐఐసి అధికారులను ప్రశ్నిస్తున్నారు.

పంట సాగుకు మిషన్ భగీరథ నీరు

-తాగునీటికి ఇబ్బందులు పడుతున్న తండా వాసులు

కంగ్టి, మార్చి 13, ప్రభాతవార్త: ప్రజల దాహార్తిని తీర్చేందుకు వినియోగించుకోవాల్సిన మిషన భగీరథ నీటికి కొందరు అక్రమార్కులు సాగు చేసుకుంటున్న పంట పొలాలకు సరఫరా చేసుకుంటున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని ఎడ్ల రేగడి తండా, సర్దార్ తండాలకు సరఫరా అయ్యే మిషన్ భగీరథ నీటిని వ్యవసాయ పొలాల వద్ద ఉన్న మండల పరిధిలోని తడ్కల్ గ్రామానికి చెందిన మోచి సాయిలు తండాకు తాగునీరు సరఫరా కాకుండా వాటర్ పైప్‌లైన్ బోల్ట్‌లను విప్పేసి పంట పొలాలకు సరఫరా చేసుకుంటున్నారు. అక్రమంగా మోచి సాయిలు మిషన్ భగీరథ నీటిని పంటలకు సరఫరా చేసుకుంటుండంతో ఎడ్ల రేగడి, సర్దార్ తండాకు నీరు రాకుండా ఆగిపోయాయి. తండాకు మంచి నీరు సరఫరా కాకపోడంతో తండా వాసులు తాగునీటికై పరేషన్ ఆవుతూ వ్యవసాయ పొలాలను ఆశ్రయించాల్సిన దుస్థితి దాపురించింది. 4 రోజులు తాగు నీరు సరఫరా కావడం లేదని, సంబంధిత అధికారుల స్పందించి తమ తండాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా చూడాలని, అక్రమంగా నీటిని పంట పొలాలక సరఫరా చేసుకుంటున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని తండాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పంటల సాగుకు అక్రమంగా సరఫరా చేసుకుంటున్న మిషన్ భగీరథ నీరు

సదాశివపేటలో నెహ్రూ ఔరస్తాలో హోలి సంబరాలు చేసుకుంటున్న ప్రజలు

సదాశివపేటలో ఘనంగా హోలీ సంబరాలు

సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త: పట్టణంలోని ఆయా వార్డులలో గురువారం హోలి పండుగను పురష్కరించుకుని కామ దహనం కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలోని ప్రధాన వీధులు నెహ్రూ రోడ్, పాత మున్సిపల్ కార్యాలయం చౌరస్తా బిఆర్ఎస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం దిడిగి నాగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయులు చింత సాయినాథ్ పాల్గొని యువకులను ఉత్తేజపరిచాడు. పట్టణంలో రెండు రోజుల పాటు హోలీ రంగులు చల్లుకోవడం ఆనవాయితీగా వస్తోంది. డిజే పాటల మధ్య యువకులు రంగులు చల్లుకుంటూ సంబరాలు సంబరంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కంది మల్లేశం, వంశీ సాయి, సందీప్, ధనుంజయ గౌడ్, టింకు, సూరజ్, గణేష్, స్వప్నిల్ తదితరులు పాల్గొన్నారు.

10 విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు మన సమాజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను ఆర్జించి పరీక్షలు రాసి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మన సమాజం ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి రవి కుమార్ గౌడ్, నిర్వాహకులు మడివాలయ స్వామి, విజయ్‌స్వామి, నాగభూషణం, యాదగిరి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని ఎంపిడివో తనిఖీ

కంగ్టి, మార్చి 13, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎస్‌సి, బిసి వసతి గృహాలను గురువారం ఎంపిడిఓ సత్తయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లోని స్టోర్‌రూంలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూను అనుసరించి నాణ్యమైన భోజనం అందించాలని వసతి గృహాల వార్డెలకు సూచించారు. విద్యార్థులకు పరీక్షప్యాడల్‌ను అందచేసి పరీక్షలు రాసే తీరుపై అవగాహన కల్పించారు.

దర్గా ఉత్సవాల్లో అలరించిన ఖవ్వాలి

ఖాజాపూర్‌లో షేక్ ఇమామ్ అలీషా ఖాద్రీ దర్గాలో ఖవ్వాలి దృశ్యం

సిర్గాపూర్, మార్చి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఖాజాపూర్‌లో షేక్ ఇమామ్ అలీషా ఖాద్రీ దర్గా ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా దర్గాలో నిర్వహించిన ఖవ్వాలిని అందరినీ ఆకట్టుకున్నాయి. ఖాజాపూర్ గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు దర్గా ఉత్సవాల్లో పాల్గొన్నారు. దర్గా ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి చేరుకుని దర్గాకు దట్టిని సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్

నారాయణఖేడ్, మార్చి 13, ప్రభాతవార్త: నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య సమసిపోయేలా చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ సూచించారు. గురువారం పట్టణంలోని ఐబి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతం నుంచి వలసలు ఆగిపోవాలంటే పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని పాటించి తమ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆనంద్

బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

ఎబివిపి జిల్లా కన్వీనర్ ఆదిత్య

సిద్దిపేట రూరల్, మార్చి 13,ప్రభాతవార్త : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఎబివిపి జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టరేట్‌లో అందజేసి మాట్లాడారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే సర్కారు విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గత యేడాది బడ్జెట్‌లో 7 శాతంన నిధులు కేటాయించి వాటిని సైతం పూర్తిగా విడుదల చేయలేదన్నారు.రాష్ట్రంలో ఎంతో మంది నిరుపేదలు ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. సర్కారు రూ.8 వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో పెట్టి పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు. ఫీజుల చెల్లించ లేక ఎంతో మంది నిరుపేద విద్యార్థులు మధ్యలోనే చదువులను నిలిపివేస్తున్నారని తెలిపారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యారంగం పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఎబివిపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి, నగర ఉపాధ్యక్షులు రాకేష్, సర్దార్ వల్లభాయ్ పటేల్ జోనల్ ఇంచార్జి సాయి శంకర్, డిగ్రీ కళాశాల సంయుక్త కార్యదర్శి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సిద్దిపేట రూరల్, మార్చి 13, ప్రభాతవార్త : కాంగ్రెస్ సర్కారు పేదలకు అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి రాజు అన్నారు. సిద్దిపేట పట్టణానికి చెందిన తోట లక్ష్మీ కుటుంబానికి ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ సహాయంతో రూ.32 వేల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరు కాగా గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరంలాంటిందన్నారు. కాంగ్రెస్ సర్కారు పార్టీలకు అతీతంగా ప్రతి పేదకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడానికి సిఎం రిలీఫ్‌ఫండ్ అందిస్తుందన్నారు. అర్హులు అందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొండలవాడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరికి మాతృవియోగం

చేర్యాల, మార్చి 13, ప్రభాతవార్త : జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తల్లి కొమ్మూరి సత్తవ్వ(85) అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి మండలాల కాంగ్రెస్, సిపిఐ నాయకులు నర్సాయపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొమ్మూరిని పరామర్శించారు. పరామర్శించినవారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహాచారి, నంగి కనకయ్య, గోమారం నర్సయ్య ఉన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

-బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్

మాట్లాడుతున్న మనోహర్‌యాదవ్

గజ్వేల్, మార్చి 13 (ప్రభాతవార్త): రాష్ట్రంలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం బిజెపి కార్యాలయంలో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. అలాగే బోధన సిబ్బందిని భర్తీ చేయాలని, యూనివర్సిటీల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేశారు తప్ప కాంగ్రెస్ గెలిచి గద్దెనెక్కి ప్రజలకు ఉపయోగపడే పని ఏ ఒక్కటి చేయలేదన్నారు. తెలంగాణలో అమలు చేస్తానన్న 6 గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చకుండా అసెంబ్లీలో గవర్నర్‌తో అసత్యపు మాటలు చెప్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకత తట్టుకోలేక నెలకు రెండుసార్లు ఢిల్లీకి రేవంత్‌రెడ్డి వెళ్తున్నారన్నారు. ఇలా వెళ్ళడం బదులు ఢిల్లీలోనే సచివాలయం కట్టుకుంటే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెప్యాల వెంకట్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మడ్గురి నర్సింహా, నాయిని సందీప్‌కుమార్, మైస విజయ్, భీమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్ర సాధనలో ఎమ్మెల్సీ కవితది కీలక పాత్ర

-చెప్యాల రాజేశ్వర్‌రావు

మాట్లాడుతున్న చెప్యాల రాజేశ్వర్‌రావు

గజ్వేల్, మార్చి 13 (ప్రభాతవార్త): తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్రంలో జాగృతి ద్వారా మహిళలందర్ని ఏకంచేస్తూ స్వరాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించిన తెలంగాణ రుద్రమదేవి జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అని గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా అధ్యక్షుడు చెప్యాల రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో కేక్ కటేచేసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా అధ్యక్షుడు చెప్యాల రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతగానో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు పాల్గొనగా కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు కాటు కళ్యాణ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్, మధురబోయిన కార్తిక్, బలమైన మహేష్, కోనమైన రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

గజ్వేల్ టౌన్, మార్చి 13 (ప్రభాతవార్త): సిద్దిపేట మండలానికి చెందిన గోపాలమిత్ర మార్గడి వెంకట్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా ఉమ్మడి మెదక్ జిల్లా గోపాలమిత్ర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గోపాలమిత్ర సంఘం అధ్యక్షుడు సింగం రాజుయాదవ్, రాష్ట్ర సలహాదారు శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, కోశాధికారి గౌరీశంకర్, మెదక్ జిల్లా అధ్యక్షుడు అశోక్, మాజీ అధ్యక్షుడు రామస్వామి, సూపర్వైజర్ అబ్దుల్ సత్తార్, గోపాలమిత్రలు గౌరీశంకర్, చంద్రశేఖర్, ఆంజనేయులు, శ్రీనివాస్, కృష్ణ, దేవరాజ్, తిరుపతిరెడ్డి, నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సహజ రంగులతో హోలీ

ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానిస్తున్న బిజెపి నాయకుల దృశ్యం

ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానించిన బిజెపి నేతలు

మునిపల్లి, మార్చి 13, ప్రభాతవార్త: పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారతీయ జనతా పార్టీ మద్దతుతో విజయం సాధించిన సి.అంజిరెడ్డిని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తన గెలుపుకోసం కృషి చేసిన నాయకులకు, ఓట్లు వేసిన పట్టభద్రులకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సింహారెడ్డి, అయ్యప్పస్వామి, ఆంజనేయులు, నవీన్, నగేష్ యాదవ్, సుధాకర్, నాగిశెట్టి, శేకర్, బస్వరాజ్, నర్సిములు, రాజిరెడ్డి, ధనుష్, శివకుమార్ పాల్గొన్నారు.

ట్రైబల్ పాఠశాలను సందర్శించిన ఎంపిడిఓ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపిడిఓ శంకర్

చౌటకూరు, మార్చి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని బొమ్మారెడ్డి గూడెంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను గురువారం ఎంపిడిఓ శంకర్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థుల తరగతి గదులను తనిఖీ చేసి విద్యను అందుకుంటున్న తీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వండేనిర్వాహకులు పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకువాలని మెట్రిన్ శోభను ఎంపిడిఓ ఆదేశించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను ఆర్జించాలని సూచించారు. కార్యక్రమంలో బొమ్మారెడ్డిగూడెం పంచాయతీ కార్యదర్శి నవన్‌కుమార్, సిఆర్‌పి ఆంజనేయులు ఉన్నారు.

పోసానిపల్లిలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

యుపిఎస్‌లో స్వయం పరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

చౌటకూరు, మార్చి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోసానిపల్లి గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాల దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల్లా దుస్తులు ధరించి దర్జాగా పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాభోధన చేశారు. ఎంఈఓగా వై అభినయ్, ప్రధానోపాధ్యాయులుగా బి సాత్విక, ఉపాధ్యాయులుగా శ్రీనిధి, కల్పన, వేదశ్రీ, సుదీక్ష, అనుస్పందన, మాధురి, విష్ణు, రాహుల్, సదాశివాలు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులను కే అర్జున్, పి కిషన్, శ్రీనివాస్, కవిత అభినందించారు.

బాదల్‌గావ్‌లో ఘనంగా స్వపరిపాలన



బాదల్‌గావ్‌లో స్వయం పరిపాలన జరుపకుంటున్న విద్యార్థులు

మనూర్, మార్చి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని బాదల్‌గావ్‌లోని ఎంపియుపిఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డిఈఓగా శివకుమార్ ఎంఈఓగా శివగణేష్ ప్రధానోపాధ్యాయులుగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా సంజన, ఆసీఫ్, మీనా, ఎస్.శివకుమార్, సిహెచ్ వైష్ణవి, రేయన్స్), జాషువా, సుశాంత్‌లు వ్యవహరించి తోటి విద్యార్థులు విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయలు అంజయ్య, రామకృష్ణ, సంగారెడ్డి, నారాయణ, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

కోనాపూర్‌లో కుమ్మర మొల్ల జయంతి వేడుకలు

కవయిత్రి కుమ్మర మొల్ల జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోనాపూర్ లో గురువారం కవయిత్రి కుమ్మర మొల్ల జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కవయిత్రి కుమ్మరి మొల్ల చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కోనాపూర్ బక్కప్ప మాట్లాడుతూ కవయిత్రి 2017లో భారత ప్రభుత్వం మొల్ల జ్ఞాపకార్థం తపాలా బిళ్లను విడుదల చేసిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కుమ్మరి కృష్ణ, అంజయ్య, సంగయ్య, విఠల్, నర్సిములు, సంగమేష్, ప్రవీణ్‌కుమార్, శివకుమార్, శ్రీకాంత్, శివకుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గంగ్వార్‌లో ఉపాధిపనులను పరిశీలించిన అధికారులు

న్యాల్‌కల్, మార్చి 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గంగ్వార్ పంచా యతీలో కొనసాగుతున్న అజ్జోల సాగుపనులను,ఉపాధి హామిపనులను గురువారం ఎపిడి పూజ,ఎంపిడిఓ రాజశేఖర్‌కవలాస్, ఎపిఓ రంగారావు పరిశీలించారు.

అజ్జోల సాగు పనులను పరిశీలిస్తున్న అధికారులు

అర్హత లేని వ్యక్తితో కొబ్బరికాయలు కొట్టిస్తారా ?

-ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 13 (ప్రభాతవార్త): ప్రొటోకాల్ లేని నాయకుని చేత గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం కొబ్బరికాయలు కొట్టించడం ముమ్మాటికి అధికారుల అలసత్వానికి నిదర్శనమని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో అక్కడక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎలాంటి అర్హత లేకుండా తూంకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టించడం ఎంత వరకు సమంజసమన్నారు. అధికారులు ఇలా వ్యవహరించడం సరైందికాదని, రానున్న రోజుల్లో అధికారులు ప్రతిఫలం అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, ఇలాంటి అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ పదవి లేకున్నా అధికారులు భయపడి పనులు చేయడం ఏమిటని, స్థానికంగా ఎమ్మెల్సీతో పాటు మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే ఉన్నారని మరిచిపోవద్దని అధికారులకు సూచించారు. ఎవరు ఏ పనిచేయాలనే ఇంగితజ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రొటోకాల్ ఉన్న వ్యక్తులతో అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ జకియొద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, ఊడెం కృష్ణారెడ్డి, రాంచంద్రం, గోపాల్‌రెడ్డి, మర్కంటి కనకయ్య, గంగిశెట్టి రవీందర్, పంబాల శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల దేవేందర్, భూపాల్ రెడ్డి, ఖాసీం, రఘుపతిరెడ్డి, దయానంద్‌రెడ్డి పాల్గొన్నారు.



అసిస్టెంట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

ఆస్తి పన్ను పెనాల్టీపై రాయితీ ఇవ్వాలి

జహీరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: జిల్లా పరిధిలోని ఆయా మున్సిపాలిటీలో ఆస్తిపన్ను పెనాల్టీపై 90శాతం రాయితీ కల్పించాలని డిమాండ్‌చేస్తూ బిఆర్ఎస్ నాయకులు గురువారం అదనపు కలెక్టర్ (ట్రైనీ కలెక్టర్) మనోజ్, ఆర్‌డిఓ రాంరెడ్డిలకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నామ రవి కిరణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని జిహెచ్ఎంపి మాదిరిగానే ఆస్తి పన్ను పెనాల్టిలో 90 శాతం రాయితీ కల్పించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకుబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు ప్రభుయాదవ్, శివప్ప, ఆశం, రాకేష్, సాజిద్ అలీ, నరేష్‌రెడ్డి,సికందర్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్ ఈద్గా పరిసరాలు పరిశుభ్రం

కంది, మార్చి 13, ప్రభాతవార్త: బేగంపేట్ గ్రామంలోని ఈద్గాను రంజాన్ మాసాన్ని పురష్కరించుకుని శుక్రవారం పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ఈద్గాకు చిన్ని చిన్న మరమ్మత్తులు చేయించి పరిసరాలను మైనార్టీ సోదరుల వినతి మేరకు పరిశుభ్రం చేయించేందుకు పనులు ప్రారంభించినట్లు మహేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రహమత్ షంషేర్ దస్తగిరి ఆదాలు పేర్కొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈఓ మన్మథ కిశోర్

నాగల్‌గిద్ద, మార్చి 13, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి మన్మదకిషోర్ పరిశీలించారు. ఈ నెల 21వ తేదీ నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా పాఠశాలను(పరీక్ష కేంద్రం) సందర్శించి బాధ్యులకు పలు సూచనలు చేశారు. పరీక్షలకు హాజరయ్యే విధ్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

17న తైబజార్ వేలం

పాపన్నపేట, మార్చి 13, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఈ నెల 17వ తేదీన తైబజార్, గింజల బజార్ ఎండర్లకు సంధించి వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈఓ నయీం తెలిపారు. డిఎల్పీఓ గ్రామ ప్రత్యేక అధికారి సురేష్‌బాబు ఆధ్వర్యంలో వేలం పాటలు జరుతాయన్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక పంచాయితీ కార్యాలయంలో జరిగే వేలం పాటలో ఆసక్తి గల వారు టెండర్‌దారులు హాజరుకావాలని సూచించారు.

మందు బాబుల అడ్డాగా పాఠశాల

చిన్నశంకరంపేట,మార్చి 13,ప్రభాతవార్త: మండల పరిధి మదూర్ జడ్పీ ఉన్నత పాఠశాల మందుబాబులకు అడ్డాగా మారుతుంది. పాఠశాల ఆవరణలో పలువురు మందు బాబులు రాత్రిళ్లు మద్యం తాగుతున్నారు. అనంతరం సీసాలను అక్కడే ధ్వంసం చేస్తున్నారు. నీటి ప్యాకెట్లు, గ్లాసులను అక్కడే వదిలేసి వెళ్తున్నారు. దీంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం ఉదయం పాఠశాలకు వచ్చి చూసేసరికి తాగిన మద్యం సీసాలు అలాగే ఉన్నాయి.వెంటనే పారిశుధ్య కార్మికులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మద్యం సీసాలను తోలగించారు. రోజూ ఉదయం పాఠశాలకు చేరుకునే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ఆవరణలో పడి ఉండే మద్యం సీసాలను, తిని పడేసిన తినుబండారాల ప్యాకెట్లను చూసి ఆందోళన చెందుతున్నారు. రాత్రి వెళల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మద్యం తాగే వారి పట్ల పాఠశాలను అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలుతీసుకోవాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

మదూర్ పాఠశాలలో మందు బాబులు తాగిన మద్యం సీసాలు

పీస్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న సిఐ మహేష్‌గౌడ్

శాంతియుతంగా పండగలు జరుపుకోవాలి : సిఐ

సదాశివపేట, మార్చి 13, ప్రభాతవార్త: పండగలు శాంతియుతంగా జరుపుకోవాలని సిఐ మహేష్‌గౌడ్ సూచించారు. గురువారం పట్టణంలోని ఎంజీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ హోలి పండగ, రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకుని హిందూ, ముస్లిం సోదరులు అవాంచనీయ సంఘటనలు ఏర్పడకండా సోదర భావంతో పండగలు జరుపుకోవాలన్నారు. యువత మద్యం తాగి వాహనాలు తోలకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పవన్‌కుమార్‌గౌడ్, మాజీ మున్సిపల్‌చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ చింత గోపల్, ఓదెల మాణిక్‌రావు, అక్బర్ హుస్సేన్, సజ్జి, అంజనేయులు, సదాశివపేట పట్టణ, మునిపల్లి, కొండాపూర్ మండలాల యువత పాల్గొన్నారు.

విజ్ఞన జ్యోతి మోడల్ స్కూలో స్వపరిపాలన

ఝరాసంగం, మార్చి 13, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయలుగా బి దీక్షిత, ఉపాధ్యాయులుగా ప్రజ్వలిక, సంజన, వైష్ణవి, సాయి, కీర్తన, రహీన, హీన్ అబూబకర్ అలీ, అబ్బాస్, బి ప్రకాష్, జి మధు, జి నితీష్‌లు వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బి నాగన్న, ప్రధానోపాధ్యాయురాలు బి.శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

మార్వాడీల ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

అమీన్‌పూర్, మార్చి 13 ప్రభాతవార్త: రాజస్థాన్ మార్వాడీల హోలీ పండుగ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దల రవీందర్, ఎడ్ల రమేష్, అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు, బీజేపీ సీనియర్ నాయకులు ఆగారెడ్డిలు పాల్గొన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి గోశాల ఆవరణలో హోలీ పండగ సందర్భంగా రాజస్థాన్ మార్వాడీలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మార్వాడీ సోదరులు, మహిళలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి హిందూ సాంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మార్వాడీ మిత్రులు ఈ ప్రాంతంలో నిర్వహించాలని కోరుతూ, వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పుకొచ్చారు. హోలీ వేడుకల్లో మార్వాడీ సోదరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో హోలీ సంబరాలు

చిన్నశంకరంపేట, మార్చి 13,ప్రభాతవార్త: మండల పరిధి చందాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు హోలీ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్‌రెడ్డి హోలీ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు, రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను జరుపుకున్నారు. విద్యార్థులు తగు జాగ్రత్తలను పాటించాలని సూచించారు.

రైతులతో కలసి విద్యుత్ అధికారుల పర్యటన

గుమ్మడిదల, మార్చి 13 ప్రభాతవార్త: మండలంలోని నల్లవల్లి, మాంబాపూర్ గ్రామాల రైతులతోకలిసి గుమ్మడిదల విద్యుత్ శాఖ ఏడీఈ దుర్గాప్రసాద్ నేరుగా పోలాలవద్దకు వెళ్లి విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు. రబీ సీజన్‌లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులతో నేరుగా ఆయన మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్‌ల పనితీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలున్నా విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆయా గ్రామాల లైన్‌మెన్‌లకు, సిబ్బందికి సూచించారు. వినియోగదారుల పట్ల విద్యుత్ సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. మాంబాపూర్, నల్లవల్లి రైతులతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో బొంతపల్లి ఏఈ రవీందర్, రైతులు ఆంజనేయులు, శివకుమార్, నర్సింలు, గౌస్ పాషా, వీరేశం, విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఏడీఈ దుర్గాప్రసాద్

ఆస్తి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

-అధికారులను ఆదేశించిన ఆర్‌డిఎంఏ శ్రీనివాసరావు

రామచంద్రాపురం, మార్చి 13, ప్రభాతవార్త: ఆస్తిపన్నులను వంద శాతం వసూలు చేయాలని ఆర్ఇఎంఏ జె శ్రీనివాసరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషన్ సంగారెడ్డి ఆధ్వర్యంలో వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్‌లతో రెవిన్యూ ఆస్థి పన్నుల వసూల్లపై హైద్రాబాద్ రీజియన్ ఆర్డిఎంఏ జె శ్రీనివాసరావు ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటి వరకు 60.70 శాతం మాత్రమే పన్నులను వసూలు చేశారని ఈ నెల ముగింపు వరకు మిగతా పన్నులు వసూలు చేసి వంద శాతం వసూళ్లు అయ్యేలా చేయాలన్నారు. తక్కువ కలెక్షన్ చేసిన బిల్ కలెక్టర్‌లను పన్ను వసూళ్ల పైకారాణాలను అడిగి తెలుసుకున్నారు. స్థిరాస్తి యజమానులతో సానుకూల దోరణిత మాట్లాడుతూ ఆస్తి పన్నులు వసూలు చేసి పట్టణ పరిధిలో మౌలిక వసతుల రూపకల్పన, రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఓ వెంకటరామయ్య, మేనేజర్ అఖిల్ కుమార్, కంప్యూటర్‌ఆపరేటర్ అశోక్, బిల్ కలెక్టర్ గణేష్, బిక్షపతి, ఆంజనేయులు స్వప్న, స్వరూప, రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్‌డిఎంఏ శ్రీనివాసరావు

హద్నూర్ చేరుకున్న పాదయాత్ర పల్లకి సేవ

హద్నూర్ చేరుకున్న పాదయాత్ర పల్లకి సేవ

న్యాల్‌కల్, మార్చి 13, ప్రభాతవార్త: 46వ వార్షిక అమరతిథిని పురష్కరించుకుని మనూర్ మండల పరిధిలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పల్లకి సేవ మనూర్, నారాయణఖేడ్, రాయికోడ్ మండలాల మీదుగా గురువారం మండలంలోని హద్నూర్ గ్రామానికి చేరుకుంది. మండలానికి చేరుకున్న పాదయాత్ర పల్లకి సేవను గురువారం మండల పరిధిలోని మిర్జాపూర్(ఎన్), ముంగి చౌరస్తా, ఆదిలక్ష్మి ఆశ్రమం, రుక్మాపూర్ చౌరస్తాల వద్ద ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. హద్నూర్ గ్రామానికి చేరుకున్న పాదయాత్ర పల్లకిసేవ ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డు పక్కన గల దత్తగిరి ఆశ్రమానికి చేరుకుంది. అక్కడు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ (అన్నదానం) చేశారు. రాత్రికి ఆశ్రమంలో భజనలు, కీర్తనలు, పవచనాలు, విశ్వమానవ ధర్మ ఆధ్యాత్మిక ఉపన్యాసాలు చేయనున్నట్లు బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు అవదూతగిరి మహారాజ్(అప్పగారు), పరమహంస పరివ్రాజకాచార్య మహంత్ మహామండలేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు.

లక్ష్మినగర్ ప్రాథమిక పాఠశాలలో టిఎల్ఎం మేళా

కంది, మార్చి 13, ప్రభాతవార్త: లక్ష్మినగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన టిఎల్ఎం మేళాను మండల విద్యాధికారి జోగప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానంకు సంబంధించిసరళ పదాలు, గుణిత పదాలు, ద్విత్వ క్షర పదాలు, కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగాహారం మొదలగు అంశాలపై వివిధ రకాల బోధనభ్యసన సామాగ్రి ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ జోగప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందుకోవడం జరుగుతుందన్నారు. తమ చిన్నారులను ప్రయివేటకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలే పంపాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల అభ్యున్నతికి తమ వంతు చేయుత అందిస్తున్న దాతలు కాశీనాథ్, సురేష్ నాయక్, యండి తయ్యబ్‌లతో పాటు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, ప్రధానోపాధ్యాయులు లీలావతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన వనజ, ఉపాధ్యాయులు యండి ఖంరోద్దిన్, ప్రమీల, చంద్రమోహన్, శ్రీధర్, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో మురుగుకాల్వల నిర్మాణానికి శ్రీకారం

నారాయణఖేడ్, మార్చి 13, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో మురుగు కాల్వల నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టినట్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దారం శంకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు సమస్యలకు గురికాకుండా ఎమ్మెల్యే సహకారంతో పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఓపెన్ నాలాలో ఆయిల్ బాల్స్ వదిలిన కార్పొరేటర్

మాట్లాడుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, మార్చి 13, ప్రభాతవార్త: దోమలబెడద నుంచి ప్రజలను రక్షించేందుకు గురువారం కార్పొరేటర్ పుష్పనగేష్ మల్లికార్జుననగర్ కాలనీ శ్రీకృష్ణదేవాలయ పరిధిలోని ఓపెన్ నాలాలో ఆయిల్ బాల్స్‌ను వదిలారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ ఎంటొమొలజి శాఖ ఆధ్వర్యంలో వాగులోకి ఆయిల్ బాల్స్‌ను వదిలినట్లు పేర్కొన్నారు. సాయంత్రం కాలనీ చుట్టూ ఫాగింగ్ చేయాలని సిబ్బందికి కార్పోరేటర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంటొమొలజీ ఏఈ తిరుపతయ్య, సూపర్‌వైజర్ ఇజాజ్ కాలనీ అధ్యక్షులు రఘురాంరెడ్డి, సత్యనారాయణ, కాశీనాథ్, బలరాం, బాలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అట్టుకల్ పొంగల్ వేడుకల్లో కార్పొరేటర్ సింధూ

అట్టుకల్ పొంగల్‌వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సిందూఆదర్శరెడ్డి

రామచంద్రాపురం, మార్చి 13, ప్రభాతవార్త: భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో కేరళ సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించిన అట్టుకల్ పొంగల్ వేడుకల్లో కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శరెడ్డి పాల్గొన్నారు. ప్రతి సంవత్సంర మార్చిలో అట్టుకల్ పొంగల్ వేడుకలకు మహిళలు పెద్దసంఖ్యలో చేరుకుని అమ్మవారరికి పొంగలి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ కార్యక్రమంలో బిన్ను, అనిల్ అనిష్ తదితరులు పాల్గొన్నారు.

హోలీలో రసాయన రంగులు వద్దు

-బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నేత అరుణ్‌రాజ్

సిర్గాపూర్, మార్చి 13, ప్రభాతవార్త: హోలి పండగ పర్వదినాల రసాయన రంగులు వాడకుండా పూలరంగులను వాడి పండగను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర ఈసీ సభ్యులు అరుణ్‌రాజ్ శేరికార్ జిల్లా ప్రజలకు సూచించారు. రసాయన రంగులు వాడి ఆరోగ్యాలను పాడుచేసుకోవద్దని యువతకు సూచించారు. నియోజకవర్గ ప్రజలకు హోలి శుభాకాంక్షలు తెలిపారు.

జోనల్ కమిషనర్‌ను కలుసుకున్న కార్పొరేటర్

రామచంద్రాపురం, మార్చి 13, ప్రభాతవార్త: రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ స్టాండింగ్ కమిటి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా మొదటి మారు గచ్చిబౌలిలో వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలబొకేను అందచేశారు. రామచంద్రాపురం డివిజన్‌లో అభివృద్ధికి సహకరించాలని కమిషన్‌కు వినతి చేశారు. డివిజన్ పరిధిలో ఉన్న మీట్ మార్కెట్, ఫంక్షన్ హాల్, రాయసముద్రం చెరువు అభివృద్ధి గురించి కమీషనర్‌కు కార్పోరేటర్ వ